క్లుప్తంగా

హెచ్‌ఎంగా వీరభద్రరావు

సీతానగరం: మండల కేంద్రమైన సీతానగరం ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా ఎం.వీరభద్రరావు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. బొమ్మూరు డైట్ కళాశాలలో పీడీగా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై ఇక్కడకు బదిలీ అయ్యారు. ఇక్కడి ప్రధానోపాధ్యాయురాలు బి.పుష్పలత అనపర్తి ఎంఈవో-1గా పదోన్నతి పొందారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గోకవరం: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై ఎంవీఆర్ రెడ్డి సోమవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే..స్థానిక బంగాళాపేటకు చెందిన ఎల్లే రాము (55) ప్రతిరోజు రాత్రి ఆరోపేట వద్ద గల చర్చికి పడుకోవడానికి వెళతాడు. ఆదివారం రాత్రి కూడా యథావిధిగా వెళ్తుండగా కైలాస భూమి వద్ద వెనక నుంచి వస్తున్న యాక్టివా స్కూటీ బలంగా ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన అతడిని కుటుంబ సభ్యులు కాకినాడలోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'స్పందన'కు అర్జీ

సీతానగరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి ఒక అర్జీ వచ్చిందని ఎంపీడీవో కె.రమేష్ తెలిపారు. భూ సమస్యలపై ఉండేశ్వరపురానికి చెందిన రాయుడు వెంకట్రావు అర్జీ అందజేశారన్నారు.

నేడు సురక్ష గ్రామ సభలు

సీతానగరం: ఎంపీడీవో రమేష్ ఆధ్వర్యంలో కాటవరం సచివాలయంలోనూ, తహసీల్దార్ సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో సీతానగరం సచివాలయం -2 వద్ద మంగళవారం జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేయనున్నారు.

రేపు మండల సమావేశం

రాజానగరం: ఎంపీపీ మండారపు సీతారత్నం అధ్యక్షతన బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశం జరగనుంది. మండల ప్రజాపరిషత్ మీటింగ్ హాలులో జరిగే ఈ సమావేశంలో మండలంలో గ్రామాల వారీగా చేపట్టిన అభివృద్ధి, సమస్యలపై చర్చిస్తారని ఎండీఓ బి.రామారావు తెలిపారు. వివిధ శాఖల అధికారులందరూ పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

పేకాట శిబిరాలపై దాడి

మధురపూడి: కోరుకొండ మండలం నిడిగట్ల, దోసకాయలపల్లి గ్రామాల్లో జరుగుతున్న పేకాట శిబిరాలపై సోమవారం ట్రైనీ ఐపీఎస్ పంకజ్ మీనన్, ఎస్సై కట్టా శారదా సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. పేకాటాడుతున్న 13 మందిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.40,230, ఐదు మోటారు సైకిళ్లు, 8 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పరిచారు. దోసకాయలపల్లిలోని మద్దిపాటి వెంకన్నదొర తోటలో, నిడిగట్లలో కల్యాణ్ ఆధ్వర్యంలో శిబిరాలు నిర్వహించినట్టు తెలిపారు.

ఏడుగురి అరెస్టు

బిక్కవోలు: మండలంలోని పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్టు ఎస్సై పి.బుజ్జిబాబు సోమవారం తెలిపారు. ఆయన వివరాల ప్రకారం... తమకు వచ్చిన సమాచారం మేరకు కొమరిపాలెం గ్రామ శివారున పేకాట ఆడుతున్న కొమరిపాలెం గ్రామానికి చెందిన తానింగి రాజు, అప్పాడ హరి, కలిదిండి యేసు, సగరం చిన్నారావు, కందుకూరి చిన్న, నెమలి శ్రీను, కాకినాడ జిల్లా రాయవరానికి చెందిన అప్పాడ దొశరావులను అరెస్టు చేసి, వారు నుంచి రూ.8,160 నగదు స్వాధీనం ఆయన తెలిపారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు



గర్భిణులకు, వారి సహాయకులకు భోజనం అందిస్తున్న దాత

రాజానగరం: ప్రధానమంత్రి సురక్షిత్ మంత్రిత్వ అభియాన్ (పీఎంఎస్ఎంఏ) కార్యక్రమంలో భాగంగా సోమవారం పాలచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 27 మంది గర్భిణులకు డాక్టర్ ఎస్.శ్రీరాణి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 14 మందికి డెలివరీ హైరిస్క్‌గా గుర్తించారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి వచ్చిన గర్భిణులు, వారి సహాయకులకు గ్రామానికి చెందిన రావిపాటి నాగేశ్వరరావు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎస్వీ రమణ, డీడీ భవాని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

మధురపూడి: బడి మానేసిన ప్రతి విద్యార్థినీ తిరిగి పాఠశాలకు పంపేందుకు సమష్టిగా కృషి చేద్దామని హెచ్‌ఎం యు.గంగాభవాని అన్నారు. కోరుకొండ మండలం గుమ్ములూరు హైస్కూల్లో సోమవారం వలంటీర్లు, గుమ్ములూరు. బుచ్చెంపేట సచివాలయాల్లోని ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులకు అందించాలన్నారు.

గడపకొచ్చి.. పింఛనిచ్చి

- ఒకటో తేదీ వేకువనే పింఛన్ పంపిణీ
- ఇంటి ముంగిటకు వచ్చి అందజేత
- లబ్ధిదారుల హర్షం



నేడు : పందలపాకలో వృద్ధురాలికి పింఛను అందిస్తున్న వలంటీరు



నాడు : 2019లో ఊలపల్లి పంచాయతీ వద్ద క్యూలో పింఛనుదారులు

బిక్కవోలు: నడవలేని స్థితి.. మంచమే గతి.. నరకయాతన.. బతుకు వేదన.. ఒంటరి జీవనం.. ఓర్చుకోలేని కష్టం.. ఎవరూ సాయపడతారు.. ఏం చేయాలి. ఎలా బతకాలి.. కష్టాలు కన్నీళ్లే మిగిలిన సమయంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభాగ్యులకు ఆపన్నహస్తం అందించారు. వేకువజామునే ఇంటి ముంగిటే పింఛన్ అందింది. నిస్సహాయుల్లో ఆనందం నింపింది. గత టీడీపీ ప్రభుత్వంలో అవ్వాతాతలు పంచాయతీ కార్యాలయాల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకూ పడిగాపులు పడి పింఛను తీసుకోవాల్సిన పరిస్థితి ఉండేది. కొన్ని ప్రాంతాల్లో సర్వర్ పనిచేయక చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారు.

పండగ వాతావరణం

నేడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వలంటీర్ల ద్వారా ఒకటో తేదీన కోడి కూయకముందే ఇంటి ముంగిటే పింఛన్ అందిస్తోంది. దీంతో గ్రామాల్లో పండుగ వాతావరణం కనిపిస్తోంది. టీడీపీ హయాంలో పింఛన్ కోసం మూడు రోజుల నుంచి 5 రోజుల వరకూ వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేది. కొన్నిసార్లు డబ్బులు లేవని మరుసటి రోజులో ఇచ్చేవారు. నేడు ఒక రోజులోనే పింఛన్ల పంపిణీ పూర్తి చేస్తున్నారు. బిక్కవోలు మండలంలో 13 పంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో మొత్తం 21 సచివాలయాలు ఉండగా, వాటి పరిధిలో 427 మంది సేవలు అందిస్తున్నారు.

2023 జూన్‌లో అందించిన పింఛను వివరాలు

పింఛను రకం	లబ్ధిదారులు	నగదు (రూ.ల్లో)
వృద్ధాప్య	5,457	1,50,06,750
వితంతు	2,334	64,18,500
దివ్యాంగులు	1,309	39,27,000
చేనేత కార్మికులు	92	2,53,000
కల్లుగీత కార్మికులు	139	3,82,250
మత్స్యకారులు	86	2,36,500
డప్పు కళాకారులు	94	2,82,000
చర్మకారులు	87	2,39,250
ఒంటరి మహిళ	406	11,16,500
అభయహస్తం	4	2,03,000
కళాకారులు	1	3,000
డయాలసిస్	19	1,90,000
దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు (డీఎంహెచ్‌వో)	35	2,35,000
మొత్తం	10,465	2,84,92,750

చారిత్రాత్మకంగా పంపిణీ



ఎప్పుడూ లేని విధంగా ఈ ప్రభుత్వంలో పింఛన్ పంపిణీ చారిత్రాత్మకంగా జరుగుతోంది. ప్రతి నెలా ఆఖరు రోజునే పింఛన్ పంపిణీకి వలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేసి వారి నగదు అందిస్తున్నారు. ఒకటిన వలంటీర్లు లబ్దిదారులు ఇంటికి వెళ్లి పింఛన్ల పంపిణీ చేస్తున్నారు.

– జేఏ ఝాన్సీ, ఎంపీడీవో, బిక్కవోలు

పింఛన్ పంపిణీకి కసరత్తు



ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగా నుంచే పింఛన్ల పంపిణీకి కసరత్తు చేస్తున్నాం. వలంటీర్లు వారి పరిధిలో ఉన్న వారికి అవసరమైన ఫించన్ నగదు వివరాలు ముందుగానే అందజేస్తున్నాం.

-పి.మణికంఠ రంగారావు, వెల్ఫేర్ అసిస్టెంట్, పందలపాక సచివాలయం-1

అవ్వాతాతలకు సేవ చేసే అదృష్టం



ఒకటో తేదీ ఉదయం 4 గంటల నుంచే వృద్ధులకు సేవ చేసే అదృష్టం లభించింది. వృద్ధులకు పింఛన్ అందజేస్తే వారి ముఖంలో బోసి నవ్వ చూపి మేమూ సంతోష పడుతున్నాం. ఎవరైనా దూరంగా ఉంటే వారి దగ్గరకు వెళ్లి పింఛన్ అందిస్తున్నాం.

-కొటాని దేవి, వలంటీర్, పందలపాక

ఎంతో సంతోషం



గతంలో పింఛను తీసుకోవడానికి కిలోమీటరు దూరం కాలినడకన వెళ్లి తెచ్చుకునేదాన్ని. ఒక్కో నెల అయితే రెండు, మూడు రోజులు తిరిగేదాన్ని. ఇప్పుడు జగన్ ప్రభుత్వం పింఛను ఇంటికే తెచ్చి ఇస్తోంది. తెల్లవారక ముందే తలుపు తట్టి వలంటీర్ ఇస్తున్నారు. నాకుఎంతో సంతోషంగా ఉంది.

-గొర్రిపోటి చిన్నసూరమ్మ, వృద్ధురాలు, పందలపాక

విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ



సర్టిఫికెట్లు అందుకున్న గైట్ ఫార్మసీ విద్యార్థులు

రాజానగరం: నెహ్రూ యువకేంద్రం (కాకినాడ) ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నిర్వహించిన జిల్లా స్థాయి యువ ఉత్సవ్‌లో తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చి, విజేతలుగా నిలిచారని గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎండీ ధనరాజ్ తెలిపారు. ఎలకేషన్‌లో కె.లక్ష్మీలాలిత్య ద్వితీయ, చిత్రలేఖనంలో ఎండీ జిహార్ సుల్తానా ప్రథమ, నృత్య ప్రదర్శనలో డి.వరప్రసాద్ బృందం తృతీయ స్థానంలో నిలిచారన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



బిక్కవోలు: లైన్ల మరమ్మతు పనులు చేస్తుండడంతో బిక్కవోలు, రంగాపురం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయ ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దాట్ల శ్రీధర్ వర్మ సోమవారం తెలిపారు. బిక్కవోలు సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న బిక్కవోలు, ఆర్ఎస్‌పేట, ఊలపల్లి తదితర గ్రామాలు, రంగాపురం సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న రంగాపురం, ఇలపల్లి, తుమ్మలపల్లి, రాళ్లకండ్రిక, రంగంపేట మండలంలోని మర్రిపూడి, నల్లమిల్లి గ్రామలకు ఉదయం 9 గంటలకు నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు కరెంట్ కోత ఉంటుందని తెలిపారు.

సురక్షతో సత్వర సేవలు



పాత వీరంపాలెంలో అర్హులకు ధ్రువపత్రం అందిస్తున్న జెడ్పీటీసీ రాంబాబు తదితరులు



దోమాడలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అధికారులు

పెదపూడి: జగనన్న సురక్ష కార్యక్రమంతో అర్హులందరికీ సంక్షేమ పథకాలు, ధ్రువీకరణ సత్వరమే అందుతున్నాయని ఎంపీడీఓ పి.విజయభాస్కర్, తహసీల్దార్ టి.సుభాష్ అన్నారు. దోమాడ గ్రామంలో జరిగిన సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమానికి సర్పంచి మీనవల్లి శారదదేవి అధ్యక్షత వహించారు. ఎంపీడీఓ, తహసీల్దార్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారులు ప్రజల వద్దకు వెళ్లి పారదర్శకంగా పథకాలు, ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్నారన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కార్యక్రమంలో 435 ధ్రువీకరణ పత్రాలు అందించారన్నారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ చీపూరి శ్రీను, సచివాలయం కార్యదర్శి బి.ప్రసన్నకుమార్, మీనవల్లి సత్తిబాబు, దున్నే అప్పారావు, వీఆర్వో గణపతి, తదితరులు పాల్గొన్నారు.

పాత వీరంపాలెంలో జగనన్న సురక్ష

రంగంపేట: పాత వీరంపాలెం సచివాలయం వద్ద గ్రామ సర్పంచ్ ఏసులంక గంగాభవానీ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు పాల్గొని మాట్లాడారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులు కలసి లబ్ధిదారులకు 400 వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గండి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సుపరిపాలనే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- కుతుకులూరులో గడపగడపకూ మన ప్రభుత్వం



కుతుకులూరులో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. సోమవారం కుతుకులూరులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి గ్రామస్తులకు ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. అనంతరం వారి సమస్యలను తెలుసుకొని వెంటనే వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. వలంటీర్లు, సచివాలయ వ్యవస్థల ద్వారా ప్రజల ముంగిటకుపథకాలను అందించి ప్రజలకు మేలు చేస్తున్నారన్నారు. గత నాలుగేళ్లుగా అర్హులైన ప్రతి ఇంటికీ లబ్ధి చూకూరిందన్నారు. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సత్తి గీతావరలక్ష్మి వెంకటరెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, సర్పంచ్ గొల్లు హేమతులసి సురేష్, ఏఎంసీ డైరెక్టర్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ పులగం బుల్లిరెడ్డి, ఎంపీటీసీ సత్తి దొరయ్యరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి, వార్డు సభ్యుడు చిర్ల వీరవెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ సబ్బెళ్ల నాగిరెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ పడాల హరిసాయికృష్ణారెడ్డి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి, కర్రి సంజీవరెడ్డి, తేతలి సత్యనారాయణరెడ్డి, పడాల తమ్మిరెడ్డి, పులగం రాంబాబు, వార్డు సభ్యులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముందు వైద్యం చేయించుకో పవన్

జిల్లా మహిళ సంక్షేమ సంఘం చైర్మన్ రొంగల పద్మావతి



కొంకుదురులో మీడియాతో మాట్లాడుతున్న జిల్లా మహిళ సంక్షేమ సంఘం చైర్మన్ రొంగల పద్మావతి



బిక్కవోలులో ఎస్సై బుజ్జిబాబుకు వినతిపత్రం అందిస్తున్న వలంటీర్లు

బిక్కవోలు: రాష్ట్రంలోని మహిళల అదృశ్యానికి వలంటీర్లే కారణమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను జిల్లా మహిళ సంక్షేమ సంఘం చైర్మన్ రొంగల పద్మావతి ఖండించారు. ఆరోగ్యం బాగోలేక మాట్లాడాలో తెలియక ఎదోఎదో మాట్లాడేస్తున్నారు ముందు మీరు వైద్యం చేయించుకోండంటూ పవన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆమె కొంకుదురులో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చుతూ నిస్వర్ధ సేవలందిస్తున్న వలంటీర్లపై వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. టీడీపీ, జనసేన అని తేడా కూడా చూడకుండా సేవలందిస్తున్న వారిపై అనుచిత వ్యాఖ్యలకు చేయడం దారుణం అన్నారు. పవన్ వెంటనే మానసిక నిపుణులను కలిస్తే మంచిదని ఆమె హితవు పలికారు. ఈ కార్యక్రమంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షుడు రొంగల అప్పాజి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లను విమర్శించడం పవన్ కల్యాణకు తగదు

పెదపూడి: ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా, నిబద్ధతతో పనిచేస్తున్న గ్రామ వలంటీర్లను జనసేన అధినేత పవన్‌కల్యాణ విమర్శించడం తగదు అని సచివాలయాల మండల కన్వీనర్ కర్రి శ్రీవెంకటరెడ్డి ఖండించారు. ఆయన జి.మామిడాడలో సోమవారం మాట్లాడుతూ వలంటీర్లు కష్టపడి పని చేసే వ్యక్తులని, అలాంటి వారిపై పవన్ కల్యాణ్ లేనిపోని ఆరోపణలు చేయడం దారుణమన్నారు. వలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖలకు పవన్ కల్యాణ వెంటనే వలంటీర్లకు క్షమాపణ చేప్పాలని డిమాండ్ చేశారు.

నేడు వలంటీర్ల పాదయాత్ర

రంగంపేట: జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు నిరసనగా మండలంలోని వలంటీర్లందరూ పాతయాత్ర చేయనున్నారు. మంగళవారం ఉదయ 10 గంటలకు మండల కేంద్రమైన రంగంపేట చేరుకుని అక్కడ దేవిగుడి సెంటర్ నుంచి స్థానిక మండల పరిషత్ కార్యాలయం వరకూ పాదయాత్ర నిర్వహించి నిరసన వ్యక్తం చేసి అనంతరం పవన్‌కల్యాణ్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నారు.

పవన్ కల్యాణ్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

బిక్కవోలు: పవన్ కల్యాణ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వలంటీర్లు కోరారు. సోమవారం వారు మాట్లాడుతూ ఏలూరు వారాహి యాత్రలో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ రాష్ట్రంలో మహిళల అదృశ్యాలకు వలంటర్లే కారణం అంటూ అనుచిత వ్యాఖ్యలకు చేశారన్నారు. కేవలం గౌరవ వేతనం కోసం పని చేస్తూ, ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూన్న తమపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సహించలేమన్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలని కోరారు. అనంతరం బిక్కవోలు ఎస్సై పి.బుజ్జిబాబుకు వినతిప్రతం అందజేశారు.

పారిశుధ్య చర్యలు మరింత మెరుగుపర్చాలి

పెదపూడి: ఆరోగ్యవంతమైన గ్రామాల నిర్మాణానికి పారిశుధ్య చర్యలు మరింత మెరుగుపర్చాలని ఈఓపీఆర్డీ మన్యం శ్రీనివాసు చౌదరి అన్నారు. మండలంలో దోమాడ, పెదపూడి గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య పనులను ప్రతిరోజు సచివాలయం కార్యదర్శులు పరిశీలించాలన్నారు. మురుగు కాలువల్లో పూడిక, రోడ్డు పక్కన చెత్త కుప్పలు తొలగించాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి తాగునీటి ఎద్దడి లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. తాగునీరు రక్షిత పథకాలను నిర్ణీత సమయంలో శుభ్రం చేసి క్లోరినేషన్ చేసి, తాగునీరు సరఫరా చేయాలన్నారు. గ్రామాల్లో పన్నుల వసూళ్లు వేగంగా పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌డీ ప్రదానం



రవిశంకర్‌కు పీహెచ్‌డీ అందజేస్తున్న వీసీ ఆచార్య పద్మరాజు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీలో డిపార్టుమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగానికి చెందిన జెట్టి రవిశంకర్‌కు వీసీ ఆచార్య కె.పద్మరాజు సోమవారం పీహెచ్‌డీని ప్రదానం చేశారు. ఏపీలో ఎంపిక చేసిన నగరాలలో క్యాపిటల్ మార్కెట్ల పట్ల పెట్టుబడి నిర్ణయం తీసుకోవడంలో పెట్టుబడిదారుల ప్రవర్తన అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. డిపార్టుమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ హెచ్ఓడీ డాక్టర్ ఎస్.ఉదయ్ భాస్కర్ గైడ్‌గా వ్యవహరించారు.

నర్సరీ ఎన్నికలకు ముగిసిన నామినేషన్లు

అధ్యక్ష స్థానానికి 4, డైరెక్టర్లకు 20 దాఖలు



నామినేషన్లను పరిశీలిస్తున్న ఎన్నికల కమిటీ

కడియం: సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గం అధ్యక్ష స్థానానికి 4, డైరెక్టర్ల స్థానాలకు 20 నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల కమిటీ తెలిపింది. సోమవారం సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసింది. అధ్యక్ష స్థానానికి ఆదివారం వేసిన నాలుగు నామినేషన్లు మాత్రమే పడ్డాయి. సోమవారం ఎవ్వరూ దాఖలు చేయలేదు. 2వ వార్డు డైరెక్టర్, 3వ వార్డు డైరెక్టర్ స్థానాలకు ఒక్కో నామినేషన్ మాత్రమే వేశారు. ఇవి ఏకగ్రీవం కానున్నాయి. మొత్తం 11 స్థానాలకు గాను మిగిలిన అన్ని స్థానాలకు రెండేసి చొప్పున నామినేషన్లు వేసినట్లు కమిటీ ప్రకటించింది. 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. ఇదిలా ఉండగా మరో మూడు నాలుగు డైరెక్టర్ల స్థానాలు కూడా ఏకగ్రీవం అయ్యేందుకు అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.


ఏకగ్రీవానికి యత్నాలు!

కాగా ప్రతిష్ఠాత్మకమైన నర్సరీ అసోసియేషన్ పాలకవర్గం ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు నర్సరీ రంగ ప్రముఖులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లుగా చెబుతున్నారు. రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా ఉండే నర్సరీ రైతులు ఎన్నికల పేరుతో విడిపోయేకంటే.. ఏకగ్రీవంగా పాలకవర్గాన్ని ఎంపిక చేసుకోవడం ద్వారా రైతుల ఐకమత్యాన్ని మరోమారు చాటుకున్నట్లు ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియకు ఒక రోజు గడువు ఉండడంతో చర్చలు సాగుతున్నట్లుగా సమాచారం. ఎన్నికలకు వెళతారా? ఏకగ్రీవం చేస్తారా అన్నది మంగళవారం సాయంత్రం 5 గంటలకు తేలనుంది. నామినేషన్లు వేసిన అభ్యర్థులుఓటర్లను వివిధ మార్గాల్లో కలుసుకుని తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.

రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు

రంగంపేట: మండలంలోని రెండు ప్రధాన ఆర్అండ్‌బీ రోడ్ల అభివృద్ధికి రూ.6.50 కోట్లు మంజూరైనట్టు జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు తెలిపారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన రంగంపేట నుంచి ముకుందవరం మీదుగా జి.దొంతమూరు గ్రామం వరకూ ఉన్న ఆర్అండ్‌బీ రోడ్డుకు రూ.3.50 కోట్లు, రంగంపేట నుంచి సుభద్రంపేట, దొడ్డిగుంట గ్రామాల మీదుగా సింగంపల్లి వరకు ఉన్న రహదారుకు రూ.3 కోట్లు జిల్లా పరిషత్ నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. టెండరు ప్రక్రియను ఈ నెలాఖరుకు పూర్తి చేసి త్వరలోనే రోడ్లు అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఈ రోడ్లు ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి చొరవతో అభివృద్ధి చేస్తున్నామన్నారు.

క్షేత్ర సహాయకుల పనితీరు మెరుగుపడాలి



బిక్కవోలు ఉపాధిహామీ సామాజిక తనిఖీలో మాట్లాడుతున్నా డ్వామా పీడీ రామ్ గోపాల్

బిక్కవోలు: మండలంలోని ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల్లో పనితీరు మెరుగుపడాలని డ్వామా పీడీ రామ్ గోపాల్ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించి ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 2022 ఏప్రిల్ ఒకటి నుంచి 2023 మార్చి 31 వరకూ జరిగిన 1,215 పనులు గానూ రూ.11,59,95,558 ఖర్చు అయిందన్నారు. వీటిలో ఉపాధి హామీ వేతనాలు రూ.8,41,96,53, సామాగ్రికి రూ.8,80,758 చెల్లించారు. పంచాయతీ రాజ్ డిపార్ట్ మెంట్ ఖర్చులు, వేతనాలకు రూ.43,807, సామాగ్రికి రూ.2,86,78,250, ఆర్ డబ్ల్యూఎస్ సామాగ్రికి రూ.20,19,920, వెటర్నరీ సామాగ్రి రూ.1,76,288 ఖర్చు అయినట్టు తెలిపారు. మండలంలోని నాటిన మొక్కలు 650 చనిపోయానట్టు, అలాగే పనికి రాకపోయినా మస్టరు వేసినట్టు గుర్తించారన్నారు. ఇందుగాను రూ.14,500 రికవరీ, జరిమానా రూ.3వేలు విధించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జేఏ ఝాన్సీ, ఉపాధి హామీ ఏపీవో వెంకటేశ్వరరావు, కొమరిపాలెం ఉపసర్పంచి కొవ్వూరి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలకు అనూహ్య స్పందన

కంబాలచెరువు: భారత రిజర్వ్ బ్యాంకు ఆర్థిక సమీకృత అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న క్విజ్ పోటీలకు అనూహ్య స్పందన లభించిందని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ డీవీ.ప్రసాద్ అన్నారు. స్థానిక ఎస్‌కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు సోమవారం బహుమతులు అందజేశారు. మొత్తం 18 మండలాల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. కడియం మండలం దుళ్ల బీఎస్ఎన్ జెడ్పీ స్కూల్ విద్యార్థులు సీహెచ్‌వీడీ మణికంఠ, కె.యశ్వంత్ కుమార్ ప్రథమ, సీతానగరం మండలం వెదుళ్ల పాఠశాల విద్యార్థులు పి.సాయి చరణ్, ఎస్.హిందూశ్రీ, ద్వితీయ, రాజానగరం మండలం నరేంద్రపురం పాఠశాల విద్యార్థులు ఎం.వికాస్, సీహెచ్ అరుణ్‌కుమార్ తృతీయ బహుమతి సాధించారు.